గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..
Happy Republic Day 26 January
చీటి రామారావు-లత
మాజీ కార్పోరేటర్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు
నగరపాలక సంస్థ కరీంనగర్

రైతుబంధు చెల్లింపుల్లో కదలిక



జిల్లాలో 25వరకు 1,52,537 మంది రైతులకు అందిన లబ్ధి

రూ.88.44 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఇతర బిల్లుల చెల్లింపులను ప్రస్తుతానికి నిలిపివేసి రైతుబంధు పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయాన్ని వెంటనే చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్థికశాఖను ఆదేశించారు. దీంతో రైతుల ఖాతాల్లో ఆ డబ్బు జమకావడం మొదలైంది. గురువారం జిల్లాలో మూడెకరాల భూమి ఉన్న రైతుల వరకు పెట్టుబడి సహాయం అందింది. డిసెంబరు చివరి వారంలోనే రైతు బంధు సహాయం అందించడాన్ని ప్రారంభించినా నిధుల కొరత కారణంగా అది ముందుకు సాగలేదు. నెల రోజులుగా యాసంగి పెట్టుబడుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి ఆదేశాలతో ఆ ఎదురుచూపులకు తెరపడి చెల్లింపులు ప్రారంభమయ్యాయి. రెండు, మూడురోజుల్లోనే రైతులందరికి పెట్టుబడి సహాయం అందే అవకాశం ఉన్నది.

ఇంకా అందాల్సింది 50,559 మంది రైతులకు..

జిల్లాలో 2023-24 యాసంగి సీజన్‌లో 2,03,096 మంది రైతులకు 182.01 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఈ రైతులకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన మండల వ్యవసాయాధికారులు 1,91,336 మంది రైతుల వివరాలను పరిశీలన పూర్తి చేశారు. 1,81,503 మంది రైతులకు 144 కోట్ల 34 లక్షల 55 వేల 518 రూపాయలను చెల్లించేందుకు వీలుగా ట్రెజరీలకు బిల్లులను పంపించారు. ఈ నెల 25 వరకు 1,52,537 మంది రైతుల ఖాతాల్లోకి రైతు బంధు సాయాన్ని జమ చేశారు. 88.44 కోట్ల రూపాయలు ఆయా రైతుల ఖాతాల్లో జమయ్యాయి. ట్రెజరీకి వివరాలు పంపించిన 28,996 మంది రైతులతోపాటు మొత్తం 50,559 మంది రైతులకు ఇంకా 93.57 కోట్ల రూపాయల పెట్టుబడి సహాయాన్ని చెల్లించాల్సి ఉన్నది. రెండు, మూడురోజుల్లో వీరందరి ఖాతాల్లోకి నిధులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఎకరం వరకు భూమి ఉన్న రైతులతో ప్రారంభించి రోజుకు ఎకరం భూమిని పెంచుతూ 10 నుంచి 15 రోజుల్లోగా రైతుబంధు సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తూ వచ్చారు. గత యాసంగిలో 1,88,518 మంది రైతులకు 177.98 కోట్ల రూపాయల సహాయాన్ని అందించారు. ఈ యాసంగిలో సుమారు రెండు లక్షల మంది రైతులకు పెట్టుబడి సహాయం అందే అవకాశాలున్నాయి. ఈ నెలలో ఐదెకరాల భూమి ఉన్న రైతులకు మాత్రమే ఆర్థిక సహాయం అందుతుందని ఐదెకరాలకు మించి విస్తీర్ణం ఉన్న రైతులకు ఫిబ్రవరిలో చెల్లింపులు చేస్తారని సమాచారం.

వచ్చే వానాకాలం నుంచి రైతు భరోసా పథకం కింద ఈ పెట్టుబడి సహాయాన్ని ఎకరాకు 7,500 రూపాయలకు పెంచనున్నారు. ఐదు ఎకరాలకు మించి భూమి ఉన్న రైతులకు పెట్టుబడి సహాయాన్ని ఇవ్వాల్సిన అవసరం లేదని పలువర్గాల నుంచి సూచనలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకోనున్నదో.. అన్నదానిపైనే వచ్చే వానాకాలం సీజన్‌లో పెట్టుబడి సహాయం ఎంత మందికి అందుతుందన్నది స్పష్టం కానున్నది.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

కరీంనగర్ టౌన్, జనవరి 25: ఇంటర్మీడియేట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ఇంటర్మీడియేట్ పరీక్షల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 28 నుంచి మార్చి 16వ తేదీ వరకు థియరీ పరీక్షల నిర్వహణకు సూచనలు అందించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి జి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ అంజనేయరావు, మధుమోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి

భగత్‌నగర్, జనవరి 25: కరీంనగర్ మార్కెట్ ప్రాంతంలో అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు తొలగించాలని సీపీఐ జిల్లాకౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మార్కెట్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలపై విచ్చల విడిగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారన్నారు. ఇదంతా బహిరంగంగా సాగుతున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు వెంటనే అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఐ తరుపున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, కె.డి.సి.సి బ్యాంక్ ఉద్యోగులకు, కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..
26 January
KDCC Bank, కరీంనగర్

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
26 January
Admissions are in progress for the academic year 2024-25
HOSTEL FACILITY AVAILABLE
BUS FACILITY IS AVAILABLE
B. Venkateshwar Rao Correspondent
B. Manjula Rao Principal
THE LAURAL HIGH SCHOOL
Day & Residential - Nursery to X (State Syllabus)
Sapthagiri Colony, Karimnagar. Cell : 97048 02608

St.GEORGE INTERNATIONAL SCHOOL
(CBSE with IIT-JEE/NEET)
Happy Republic Day

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు



పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కల్చరల్, జనవరి 25: గణతంత్ర దినోత్సవానికి జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం జరిగే వేడుకల్లో ఉదయం తొమ్మిది గంటలకు కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. గురువారం ఏర్పాట్లను ఆమె అధికారులతో కలసి పరిశీలించారు. పతాకావిష్కరణ అనంతరం 9-10 గంటలకు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి కలెక్టర్ జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, వివిధ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు జరుగనున్నాయి. ఆ తర్వాత వివిధ రంగాల్లో కృషి చేసిన అధికారులు, సిబ్బందికి, పలు సంస్థల బాధ్యులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేయనున్నారు. పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వివిధ స్టాల్స్‌ను సందర్శించనున్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

కరీంనగర్ టౌన్: గణతంత్ర దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీసీపీ రాజు, ఆర్డీవో మహేశ్వర్, ఏసీపీలు ప్రతాప్, నరేందర్, డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, డీఈవో జనార్ధన్‌రావు, డీడబ్ల్యూవో సరస్వతి, తహసీల్దార్లు రాజేశ్, నవీన్‌కుమార్, సురేశ్, ఆర్ఐ సురేశ్ పాల్గొన్నారు.

దేశ తలరాతను మార్చేది యువత..

- మళ్లీ ప్రధానిగా మోదీని గెలిపించాలి
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్





కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపీ బండి సంజయ్ కుమార్, హాజరైన విద్యార్థులు

తిమ్మాపూర్, జనవరి 25: దేశ తలరాతను మార్చేది యువత అని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో నమో నవ మత్ దాత (నవ యువ ఓటర్ల సమ్మేళనం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యువతను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఓటు హక్కు అనేది సామన్యుడికి అంబేద్కర్ ఇచ్చిన వజ్రాయుధం అని, దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. తాను తండ్రి, తాత పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని, ప్రజల కోసం పోరాడి ఈస్థాయికి వచ్చానన్నారు. తనపై దేశంలో ఏ ఎంపీపై లేని విధంగా వందకుపైగా కేసులు ఉన్నాయి, తన జీవితాన్ని ప్రజల కోసమే ధారపోశానని తెలిపారు. అయోధ్య కరసేవలో పాల్గొన్నందుకు గర్వపడుతున్నానని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తరువాత దేశంలో అవినీతి తగ్గిందన్నారు. మోదీ ప్రధాని కాకముందు భారతదేశం ఆర్థిక వ్యవస్థలో 10వ స్థానంలో ఉందని, ప్రస్తుతం ఐదో స్థానానికి చేరుకుందన్నారు. మోదీ లేని భారత్‌ను ఊహించుకోలేమన్నారు. తనపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా దొంగ వీడియోలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఎంపీగా ఎన్నికయిన తర్వాత రోడ్ల కోసమే ఎనమిది వేల కోట్లకు మించి నిధులు తీసుకువచ్చానన్నారు. హిందువులను కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు ఓట్ల కోసమే వాడుకుంటున్నాయని విమర్శించారు. హైదరాబాద్‌లో బుధవారం ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని వెంట్రుకలు పట్టి లాగిన ఘటనపై జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సంపత్, మండల నాయకులు గడ్డం అరుణ్ ఇతర జిల్లా నాయకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక్కో ఫిర్యాదుపై లోతుగా విచారణ..

- పక్కా ఆధారాలతోనే కేసు నమోదుకు నిర్ణయం
- భూ కబ్జారాయుళ్లపై విచారణ వేగవంతం

కరీంనగర్ క్రైం, జనవరి 25 : కరీంనగర్‌తోపాటు కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లో ప్రభుత్వ, పట్టా భూముల కబ్జాలకు సంబంధించి అందిన ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ లోతుగా విచారణ జరుపుతున్నారు. బాధితులు, ఫిర్యాదుదారులతో పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ తప్పు ఎక్కడ జరిగిందనే విషయాన్ని గుర్తించిన అనంతరం ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ పోలీసు అధికారులకు అప్పగించి పక్కా ఆధారాలను సేకరించి పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని ఆదేశిస్తున్నారు. నివేదికతో పాటు సీసీ కెమెరా, ఆడియో, కాల్‌డాటా ఆధారాలతో నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నారు.

దీంతో నిందితులు కోర్టులను ఆశ్రయిస్తున్నా వారికి బెయిల్ లభించడం లేదని సమాచారం. డబ్బులు, భూము లు, ఇతర మోసాలకు సంబంధించిన, వ్యక్తిగత ఆర్థిక సమస్యలపై కూడా బాధితులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యా దు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన బాధితులందరికి మొదట టోకెన్ ఇస్తూ వరుస క్రమంలో సీపీ వద్దకు పంపిస్తున్నారు. భూకబ్జాలు, దౌర్జన్యాలు, కూల్చివేతలు, బెదిరింపులకు సంబంధించిన కేసులను మాత్రమే ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్‌కు అప్పగిస్తూ మిగతా ఫిర్యాదులను సంబంధిత ఎస్‌హెచ్‌వోలకు పంపించి విచారించి కేసులు నమోదు చేయాలని సీపీ ఆదేశిస్తున్నారు.

భూకబ్జాలకు సంబంధించిన కేసుల్లో మున్సిపల్, తహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలల్లో అధికారిక రికార్డుల నుంచి స్పెషల్ టీం పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. కరీంనగర్‌లో పలు చోట్ల పార్క్ స్థలాలు కూడా కబ్జా చేశారని, ఇందులో కొందరు కార్పొరేటర్ల ప్రమేయం ఉందని సీపీకి ప్రైవేట్ వ్యక్తులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇటువంటి ఫిర్యాదులపై విచారణలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో పోలీసు అధికారులు రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆరుగురు కార్పొరేటర్లపై ఫిర్యాదులు రాగా ఇందులో ఇప్పటికే ఇద్దరు అరెస్టయ్యారు. మరొకరు అనారోగ్యానికి గురైనట్లు తెలిసింది. మరో ముగ్గురు ఎప్పుడు ఫోన్ వస్తుందోనని బిక్కుబిక్కుమని గడుపు తున్నట్లు సమాచారం.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..
కట్ల రమేష్ న్యాయవాది
సెల్ : 85220 88884, 89197 69198

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
26 REPUBLIC DAY
VOWELS SCHOOL
ACTIVITY PLAY SCHOOL
Near University, Vidyanagar, Karimnagar. 94944 63319

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కాశిపెంట వేణుగోపాల్
B.Sc., B.A., LL.B., Advocate
Ex. President BAR Association
Karimnagar Dist. Court

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కొత్తగా ఇల్లు కట్టుకుంటున్నారా?
MR MATHA ROCKS
Cel: 97014 47370, 94900 91798

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
NEW BAZZA OPTICAL & HYDERABAD OPTICAL
Near Raja Takies, Opp: CVM Hospital, Civil Hospital Road
Karimnagar, Contact: 99485 28515
30%

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, అధికారులకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
26 JANUARY
JAS
BAKERY & SWEETS
KARIMNAGAR

26
REPUBLIC DAY OF INDIA
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..
Admissions are Open
VISHWASHANTHI E/M
IIT & MEDICAL Foundation School
Road No. 1, Sapthagiri Colony, Karimnagar.
Opp : Petrol Pump, Ramnagar, Karimnagar.
Cell : 81067 72824, 99668 83680

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
SVJC
DRONACHARYA
JOHNSON GLOBAL HIGH SCHOOL
A DIGI SCHOOL WITH IIT & MEDICAL FOUNDATION
Vavilalapally, SRR College Road, Karimnagar.
KORA HIGH SCHOOL
Nursery to X Class
VIDYANAGAR, KARIMNAGAR

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
వాణినికేతన్ విద్యా సంస్థలు
ముకరంపుర, కరీంనగర్

Happy Republic Day
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా పౌరసరఫరాల సంస్థ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
BHAGAVATHI | ARVINTREE
NURTURING EVERY CHILD | LEARNING IN DEPTH
HIGH LEVEL FOUNDATION | OVERALL DEVELOPMENT
08783554128, 08782970002, 08782970003, 08782264668

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
యం.డి అజీం
14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కరీంనగర్

ఎలిగేడు వాసికి పురస్కారం

ఎలిగేడు, జనవరి 25: మండల కేంద్రానికి చెందిన చెల్లోజ శ్రీనివాస్‌బాబు జాతీయ స్థాయి నంది అవార్డుకు ఎంపికయ్యాడు. యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ, విశ్వకర్మ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్‌చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆర్టిస్ట్ చెల్లోజ శ్రీనివాస్‌బాబు చిత్రకళ రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు గాను తెలుగు వెలుగు నుంచి జాతీయ పురస్కార నిర్వహణ కమిటీ చైర్మన్ బ్రహ్మశ్రీ డాక్టర్ వెలబోజు మోహన్‌రావు, కోఆర్డినేటర్ పోలోజు రాజ్‌కుమార్ చార్యులు జాతీయ పురస్కారం అందుకోనున్నట్లు చెల్లోజ తెలిపారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

హుజూరాబాద్ జిల్లా సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

హుజూరాబాద్, జనవరి 25: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీవీ పేరుతో హుజూరాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం జిల్లా జేఏసీ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ నెల 28న హుజూరాబాద్‌లోని సిటీ సెంట్రల్ హాల్‌లో పీవీ జిల్లా కోసం జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు 13 మండలాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, మేధా వులు, అంబేద్కర్ వాదులు, యువకులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సదానందం, వెంకటరాజం, రవీందర్‌రెడ్డి, రత్నం, ఈశ్వర్‌రెడ్డి, రాజన్న, శేఖర్, జగన్నాథం, ముక్కెర రాజు, హరిహరన్, అయిలయ్య, అశోక్, వంశీకృష్ణ, ప్రభాకర్, హరికృష్ణగౌడ్, లింగమూర్తి, మల్లయ్య, రాజు, శ్రీనివాస్, స్రవంతి, భానుచందర్, అశోక్, వెంకటరెడ్డి, ప్రభాకర్, సతీష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో నారాయణపూర్‌కు ఎల్లంపల్లి నీరు

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, జనవరి 25: రెండు రోజుల్లో నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి నీరును పంపిణీ చేసి పంటలను కాపాడుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. నందిమేడారం పంపు హౌస్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పంపు హౌస్ పనులు త్వరగా పూర్తి చేసి ఎల్లంపల్లి నీరు విడుదల చేయాలని నీటి పారుదల శాఖ ఈఎన్‌సీతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ ఆయకట్టు చివరి మడి వరకు సాగునీరందిస్తామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట చొప్పదండి మున్సిపాల్ చైరపర్సన్ గుర్రం నీరజ భూం రెడ్డి, గంగాధర జడ్పీటీసీ పుల్కం అనురాధ నర్సయ్య, చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బండపల్లి యాదగిరి, మునిగాల చందు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాయికల్, జనవరి 25: ఉమ్మడి జిల్లా పరిధిలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. రాయికల్ మండల లోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అంకతి శ్రీనివాస్ (36) బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. బుధవారం రాత్రి ద్విచక్రవాహనంపై తన స్నేహితుడు దువ్వాక నాగరాజును కూర్చోబెట్టుకుని ఒడ్డెలింగాపూర్‌కు వెళ్లి వస్తుండగా భూపతిపూర్ గ్రామ శివారులో మూల మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన గల ఇనుప రెయిలింగ్‌కు ఢీకొట్టాడు. దీంతో శ్రీనివాస్ తలకు బలమైన గాయం కావడంతో ఆస్పత్రికి తరలించే క్రమంలో మరణించాడు. నాగరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. శ్రీనివాస్ తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్ తెలిపారు.

గంగాధర: గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై షల్ల అభిలాష్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లికి చెందిన దాసరి మల్లయ్య(60), అదేగ్రామానికి చెందిన లింగయ్య గురువారం గంగాధరకు పనినిమిత్తం బైక్‌పై వెళ్లారు. సాయంత్రం ఇంటికి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా లక్ష్మీదేవిపల్లి శివారులో రోడ్డుపక్కన ఆగి ఉన్న వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న మల్లయ్య తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనకాల కూర్చున్న లింగయ్యకు కాళ్లు విరిగాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS LLP

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00AM
PVR గలేరియా - పంజాగుట్ట 10.20AM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40PM
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.50PM
PVR ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్
NTR CINEMAS - 9030161717

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
నేడే బ్రహ్మాండమైన విడుదల




PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.55AM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40AM
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.25PM
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 11.45AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - నరసాపూర్ 11.00AM
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.00am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10am
PVR సినిమాస్ - ముసారాంబాగ్ 1.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.00pm
GANESH BHARI 9296509333

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
నేడే బ్రహ్మాండమైన విడుదల





సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్
తగ్గించిన టికెట్టు ధరలలో: అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ విమల్ 70ఎంఎం ఎ/సి - బాలానగర్

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.25AM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.05AM
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.05AM
SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌లో ఖని ఎన్‌సీసీ కెడెట్లు



కెడెట్లు రిజియాన్, హైమ

కోల్‌సిటీటౌన్, జనవరి 25: ఢిల్లీలో శుక్రవారం జరిగే 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు ఎన్‌సీసీ కెడెట్లు రిజియాన్, బొజ్జ హైమ పాల్గొనేందుకు ఎంపి కయ్యారు. ఆర్మీ వింగ్ తరుపున రిజియాన్, హేర్ వింగ్ తరుపున బొజ్జ హైమలు తెలంగాణ, ఏపీ డైరెక్టరేట్ నుంచి పాల్గొం టున్నారు. కాగా దేశ ప్రధాని నరేంద్రమోదీకి గౌరవ వందనం చేయనున్నారు. కాగా పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు పాల్గొనడం జిల్లాకు, పాఠశాలకు ఎంతో గర్వకారణమని పాఠశాల కరస్పాండెం ట్ లవ్‌లీజాకబ్, ప్రిన్సిపల్ జ్యోత్స్న, ఎన్‌సీసీ ఆఫీసర్ జ్యోత్స్న, ప్రైమరీ ఇన్‌ఛార్జి ఇన్నమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆదివరహాస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గంగుల



కుటుంబీకులతో కలిసి మొక్కులు చెల్లించుకుంటున్న గంగుల

కమాన్‌పూర్, జనవరి 25: మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరహా స్వామిని గురువారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు శాలు వాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, సర్పంచ్ నీలం సరిత,దేవస్థాన డైరెక్టర్ దండే కనకరత్నం, యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్‌గౌడ్ ఉన్నారు.

ఆయిల్ పామ్ తోటలను సందర్శించిన జగిత్యాల రైతులు

అశ్వారావుపేట, జనవరి 25: జగిత్యాలకు చెందిన సుమారు 150 మంది పామాయిల్ రైతులు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, దమ్మపేటలో మండలాలలో పలు పామాయిల్ క్షేత్రాలను సందర్శించారు. పామాయిల్ రైతులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా పామాయిల్ నర్సరీల పెంపకం, క్షేత్రాలు, సాగు విధానం, నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యంపై అవగాహనకోసం అశ్వారావుపేటలోని పామాయిల్ నర్సరీని సందర్శించారు. అనంతరం నారంవారిగూడెంలోని పామాయిల్ తోటలను రైతులు అశ్వారావుపేట ఆయిల్‌ఫెడ్ అధికారులు చూపించారు. అనంతరం దమ్మపేట మండలంలోని అప్పారావుపేట ఫ్యాక్టరీని చూపించి, ఉత్పత్తి అయిన పామాయిల్ గెలల క్రషింగ్ విధానంపై రైతులకు వివరించారు.

కొండగట్టులో ఆగని అదనపు వసూళ్లు

● ఇబ్బందులు పడుతున్న భక్తులు ● పట్టించుకోని ఆలయ అధికారులు

మల్యాల, జనవరి 25: కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చే భక్తులు దేవస్థానం పరిధిలో అడుగడుగునా దోపిడీకి గురవుతున్నారు. కొండ ఎక్కింది మొదలు దిగే వరకు నిలువు దోపిడీ భారిన పడుతున్నారు. ఏళ్లుగా ఇదే తంతు సాగుతున్నా దేవాదాయ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని హిందూ ధార్మిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొండపైన గుట్కాల విక్రయం, అధిక ధరల దోపిడీతో భక్తుల మనోభావాల్ని దెబ్బతీస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొండగట్టు అంజన్న సన్నిధిలో కొబ్బరికాయ నుంచి అన్ని వస్తువులను కొనాలంటేనే భక్తులు జంకుతున్నారు. మార్కెట్ ధరలకు అదనంగా 10శాతం హెచ్చు ధరలతో కొండపైన వస్తువులు విక్రయించాలని పేర్కొంటున్నప్పటికీ ఇక్కడ అధిక ధరలకు అమ్ముతున్నారని కొందరు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కొండపైన గల అన్ని దుకాణాల్లో దోపిడీ జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. లాకర్ రూం, కిరాణం, కూల్‌డ్రింక్స్, హోటల్, ఫొటోస్టూడియో, బొమ్మలు, పూలు, పండ్లు అమ్మకం వద్ద కూడా భక్తులు దోపిడీకి గురవుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. చివరకు చెప్పులు భద్రపరచడం చోట, మరుగుదొడ్ల వద్ద కూడా అధికంగా వసూలు చేస్తున్నారు. వాహన పూజలకు టికెట్టు తీసుకున్నప్పటికీ భక్తుల వద్ద వాహనాన్ని బట్టి అర్చకులు, అక్కడి సిబ్బంది వందల్లో వాహనాదారుల వద్ద వసూలు చేస్తారనేది బహిరంగ ముచ్చట.. కానీ పట్టించుకునే వారుండరు. తలనీలాలు సమర్పించే చోట క్షురకులు ఒక్కో భక్తుడి వద్ద రూ.50కి పైగా, కొబ్బరియకాయలు కొట్టే చోట రూ.5 నుంచి 10 వసూలు చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తారే తప్ప చర్యలు తీసుకోరని పలువురు ఆరోపిస్తున్నారు.

● కానరాని ధరల సూచిక బోర్డులు

ఆలయ పాలక మండలి ఏడాదిన్నర క్రితం దుకాణాల వద్ద ధరల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. ఇంత వరకు వాటి ఊసే లేకుండా పోయింది. ప్రతి దుకాణం ముందు ధరల సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని నిత్యం పర్యవేక్షణ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇటీవల వీహెచ్‌పీ నాయకులు కొబ్బరికాయ కొట్టే వద్ద వసూళ్లు, అధిక ధరలకు వస్తువుల విక్రయంపై ఆందోళన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలంటూ ఈవోకు వినతిపత్రం అందజేశారు. అయినా పట్టించుకునే వారు కరువయ్యారు. కొండపైన దుకాణాలు ఒక్కొక్కటి మాత్రమే ఉండడంతో వ్యాపారులు ఇష్టారీతిన వ్యవహరిస్తూ భక్తులను దోచుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న దుకాణాలను ఒక్కో దాన్ని రెండు నుంచి మూడుకు పెంచాల్సి ఉంది.



కొండగట్టు ఈవోకు వినతిపత్రం ఇస్తున్న వీహెచ్‌పీ నాయకులు

బోర్డులు ఏర్పాటు చేయాలి

యాగండ్ల లక్ష్మీనారాయణగౌడ్, వీహెచ్‌పీ అధ్యక్షుడు



కొండగట్టులో వ్యాపారుల దోపిడీ అరికట్టడానికి ఆయా దుకాణాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలి. ధరల సూచికలతో భక్తులు దోపిడీకి గురికాకుండా చూడవచ్చు. కొందరు అధికారుల నిర్లక్ష్యంతోనే వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే మేమే బోర్డులు ఏర్పాటు చేస్తాం.



చర్యలు తీసుకుంటాం - పి.వెంకటేశ్, ఈవో

కొండపైన వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తే తగు చర్యలు తీసుకుంటాం. దేవస్థానం నిబంధనల మేరకే వస్తువులు విక్రయించాల్సి ఉంటుంది. వ్యాపారులు, అర్చకుల నుంచి భక్తులకు ఇబ్బంది కలిగితే ఫిర్యాదు చేయాలి. వ్యాపార సంస్థలు, దుకాణాల ముందు ధరల సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.

అంబేద్కర్ డిగ్రీ ప్రవేశానికి ఈ నెల 31 వరకు గడువు పొడిగింపు

గణేశ్‌నగర్, జనవరి 25: డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు గడువు ఈనెల 31 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.టి.లక్ష్మి, కోఆర్డినేటర్ డా.ప్రశాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్, ఐటీఐ, డిప్లొమా విద్యార్థులు, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని రశీదు పొందాలని పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం 73829297755 ఫోన్ నంబర్‌కి కాల్ చేసి సంప్రదించాలని కోరారు.

ఎస్‌యూలో ఈ నెలతో ముగియనున్న రిటైర్డ్ అధ్యాపకుల సేవలు

గణేష్‌నగర్, జనవరి 25: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు రిటైర్డ్ ప్రొఫెసర్ల సేవలు జనవరి 31తో ముగియనున్నట్లు శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సంకశాల మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీకి 12బి గుర్తింపులో న్యాక్ సాధించేందుకు కమిటీలో భాగస్వాములైన వివిధ విభాగాల రిటైర్డ్ అధ్యాపకులు భరత్, సాయిలు, పురుషోత్తం, వడ్నాల రమేష్, లక్ష్మణ్ సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెలతో సేవలు ముగియనున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

మానకొండూర్, జనవరి 25 : మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఏనుగుల నాగరాజు (46) అనే వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. అన్నారం చెందిన నాగరాజు బుధవారం రాత్రి పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండగా హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి భార్య రాజేశ్వరి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గోదావరిలో రెండు మృతదేహాలు లభ్యం

ఫైటింక్లయిన్‌కాలనీ, జనవరి 25: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోదావరి నదిలో గురువారం రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య చేసుకునేందుకు నదిలో దూకగా మృతదేహాలు గురువారం తెల్లవారు జామున ఒడ్డుకు కొట్టుకువచ్చాయి. ఈమృతదేహాలు గోదావరిఖనికి చెందిన అజీమొద్దీన్(29), కొయ్యడ రాకేష్(33)గా పోలీసులు గుర్తించారు. రెండు రోజుల క్రితం అనారోగ్యకారణాలతో అజీమొద్దీన్ నదిలో దూకాడు. దూకిన చోటే అజీమొద్దీన్ మృతదేహం తేలింది. శివాజీ నగర్‌కు చెందిన రాకేష్ మానసిక స్థితి సరిగ్గాలేదని, ఈనెల 19న ఇంటి నుండి వెళ్లిన రాకేష్ ఇంటికి తిరిగి రాలేదు.

మైనింగ్ అండ్ జియాలజీ డైరెక్టర్‌ను కలసిన బ్రాహ్మణ సంఘం నేతలు

రామగిరి, జనవరి 25: రాష్ట్ర మైనింగ్ అండ్ జియాలజీ డైరెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సుశీల్‌కుమార్‌ను గురువారం ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర బ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ జనరల్ సెక్రటరీ సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేదాంతం పవన్‌కుమార్, నాయకులు ఆదిత్య, నీలకంఠం కైలాష్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



డైరెక్టర్‌ను అభినందిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

డివైడర్‌ను ఢీకొన్న బైక్ : ఇద్దరికీ గాయాలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 25: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండు ప్రాంతంలో గురువారం బైక్ డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటనలో మండల కేంద్రానికి చెందిన బక్కి నితిన్, ఎర్రుల బన్నీ తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వారిలో బన్ని పరిస్థితి విషమంగా మారడంతో కరీంనగర్‌కు తీసుకెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడి మృతి

ఫైటింక్లయిన్‌కాలనీ, జనవరి 25: పోతనకాలనీ సమీపంలో గురువారం జరిగిన ప్రమాదంలో అడ్రియాల లాంగ్‌వాల్ కార్మికుడు బండ శశికుమార్(31) మృతి చెందాడు. మొదటి షిఫ్టుకు హాజరైన శశికుమార్ వ్యక్తిగత పనులు పూర్తి చేసుకుని సాయంత్రం సమయంలో ద్విచక్ర వాహనంపై గోదావరిఖని ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో లక్ష్మీపురం క్రాస్‌రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

సిరిసిల్ల క్రైమ్, జనవరి 25: సిరిసిల్ల పట్టణంలోని రగుడు బైపాస్ రోడ్డు వద్ద రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెలగొండ అభిలాష్ (20) అనే యువకుడు గురువారం రాత్రి హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పెద్దూరుకు చెందిన అభిలాష్ ద్విచక్ర వాహనంపై సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుంచి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట, జనవరి 25: ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామానికి చెందిన మహిళ నేరేళ్ల రాజవ్వ అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రమాకాంత్ గురువారం తెలిపారు. గ్రామంలోని రాజవ్వ అనారోగ్యంతో పాటు గత కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేదని పేర్కొన్నారు. ఈ నెల 2న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదని చెప్పారు. బంధువులు, చుట్టు పక్కల గాలించినా ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు.

రాజవ్వ కొడుకు జీవన్ ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ రమాకాంత్ వివరించారు.

రాజన్న ఆలయ అభివృద్ధిపై త్వరలోనే సమీక్ష

● సర్పంచ్ ఎన్నికలపై త్వరలోనే నిర్ణయం ● రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

వేములవాడ, జనవరి 25 : రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి జరగాల్సినంత జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే ఆలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం, మేడారం సమ్మక్క సారక్క జాతర వంటివి మన పూర్వీకులు మనకు వారసత్వంగా ఇచ్చినటు వంటివని ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మన ఆలయాలు, సంస్కృతి దేశం మొత్తం తెలిసేలా విస్తృత ప్రచారం చేయడంతో పాటు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. రాజన్న ఆలయం అభివృద్ధిలో తాము కూడా భాగస్వామ్యం అవుతామని చెప్పారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదని, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన అంశంపై రెండు రోజుల్లో ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. స్టేట్ ఫైనాన్స్ నిధులు ఇతర పనులకు వెచ్చించడం వల్లే సర్పంచ్‌ల బిల్లులు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి తెలిపారు. నిధుల లభ్యత బట్టి సర్పంచుల పెండింగ్ బకాయిలను దశలవారీగా చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి పైసా ప్రజా సంక్షేమం కోసమే వెచ్చిస్తున్నామని స్పష్టం చేశారు.

విధ్వంస రాజకీయాలకు పాల్పడుతున్న కేటీఆర్

మాజీ మంత్రి కేటీఆర్ అధికారంలో లేకుండా ఒక్కరోజు కూడా ఉండలేకపోతున్నారని, అందుకోసమే కేటీఆర్ విధ్వంస రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. గత పదేళ్లలో సామాజిక మాధ్యమాలలో ఉన్నది లేనట్టుగా చూపి కాలం గడిపారని, విదేశాలకు వెళ్లి నాలుగు ఇంగ్లీషు ముక్కలు నేర్చుకొని వచ్చి ఇదే భాషగా చూపి నటించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. తప్పుడు మాటలను ప్రజలు ఇకపై ఎట్టి పరిస్థితులలోనూ నమ్మలేని పరిస్థితి వచ్చిందని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ ప్రమాణస్వీకారం చేయలేదని అన్నారు. కేటీఆర్ బుద్ధిగా ప్రతిపక్ష హోదాలో పనిచేస్తేనే ప్రజలు గుర్తిస్తారని లేదంటే ప్రజలు ఎప్పటికీ తిరస్కరిస్తూనే ఉంటారన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని కోరుకున్నాని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో తనది అన్న చెల్లెల్ల అనుబంధం అని, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో తను ప్రభుత్వ విప్‌గా, తాను మంత్రిగా సేవలు అందిస్తున్నామని సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ఆమె వెంట ఉన్నారు.



వేములవాడలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

రాజన్న సేవలో మంత్రి సీతక్క

వేములవాడ: రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సేవలో తరించారు. మేడారం సమ్మక్క సారక్క జాతరకు వెళ్లడానికి ముందు రాజన్నను దర్శించుకునే ఆనవాయితీలో భాగంగా గురువారం ఉదయం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు తొలుత ఆలయ అర్చకులు అధికారులు సంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు మంత్రికి వేదోక్త ఆశీర్వచనం గావించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా, ఆలయ ఈవో డి కృష్ణ ప్రసాద్ శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారు. అంతకుముందు శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం వచ్చిన మంత్రి సీతక్కను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఇతర అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు.

కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే ఊరుకోం

● ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జగిత్యాల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో ఓ కేసులో అరెస్టు అయి ఉన్న బీఆర్‌ఎస్ నాయకుడు, హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డిని కవిత పరామర్శించారు. అనంతరం జగిత్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగగానే బీఆర్‌ఎస్ నేతలపై కాంగ్రెస్ సర్కారు అక్రమంగా కేసులు నమోదు చేయిస్తూ కక్ష పూరిత రాజకీయాలను చేస్తోందన్నారు. హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని సంబంధం లేని కేసులో ఇరికించి అరెస్టు చేసి జైలుకు పంపడం దారుణమన్నారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కక్షపూరిత వైఖరిని అవలంభిస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నామని వివరించారు. ఏ పార్టీ కార్యకర్తలపై అయినా తాము రాజకీయంగా పోరాటం చేశామే తప్ప చట్టాన్ని, పోలీసులను వినియోగించుకొని కక్షపూరితంగా వ్యవహరించలేదన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేస్తూ హామీల అమలుకు ప్రయత్నం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థినిలను మహిళా పోలీసులు జుట్టు పట్టి లాగి పడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, పలువురు న్యాయవాదులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



జగిత్యాలలో జైలులో బీఆర్‌ఎస్ కార్యకర్తను పరామర్శించి వస్తున్న కవిత

ఎన్టీపీసీలో ఫొటోగ్రాఫర్ ఆత్మహత్య

జ్యోతినగర్, జనవరి 25: ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు చెందిన రమేష్(36) అనే ఔట్‌డోర్ ఫొటోగ్రాఫర్ బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. 10 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకున్న రమేష్ రెండేళ్ల క్రితం విడాకులు తీసుకున్నాడు. అప్పటి నుంచి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెదిన రమేష్ ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎన్టీపీసీ ఎస్‌ఐ జీవన్ పరిశీలించారు. మతుడి తల్లి సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ జీవన్ తెలిపారు.

ముస్లింల విద్యా ప్రమాణాల మెరుగుకు ఎంఐఎం కృషి

కరీంనగర్ టౌన్, జనవరి 25: ముస్లింల విద్యాప్రమాణాలు మెరుగుకు ఎంఐఎం కృషిచేస్తుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. సాలారే మిల్లత్ ఆల్‌ఇన్‌వన్ గైడ్స్ పంపిణీ కార్యక్రమం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితోనే మైనారిటీ గురుకులాల అంకురార్పన జరిగిందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా 2,024 గైడ్స్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జీహెచ్‌ఎంసి నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర నాయకుడు మహ్మద్ ఖైరుద్దీన్, సదర్ ఖాజీ మొఖయ్యర్ షాఖాన్, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, ముఫ్తి యూసుఫ్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, నగర ప్రధానకార్యదర్శి బర్కత్ అలీ, హఫీజ్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఖమరుద్దీన్ తదితరులున్నారు.

'తన భర్త చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి'

ఎల్లారెడ్డిపేట, జనవరి 25: తమకు రావాల్సిన భూమిని పట్టా చేయించకుండా ఇబ్బందులకు గురి చేయడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి వారం రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తన భర్త మరణించాడని దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన బానోతు జ్యోతి గురువారం ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె కథనం మేరకు... గ్రామంలోని జ్యోతి ఆమె భర్త నాజం కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాజం గ్రామ శివారులో 2.02 ఎకరాల భూమిని 12 ఏళ్ల కిందట కొనుగోలు చేశాడు. నాజం, గణేశ్‌లు అన్నదమ్ములు. కొనుగోలు చేసిన భూమిలో ఇద్దరు పంచుకోగా చెరో ఎకరం భూమి వచ్చింది. తన మరిది గణేశ్ పట్టా చేయిస్తానని నమ్మించి భూమి మొత్తం ఆయన పేరిట మార్చుకున్నట్లు తెలిపింది. మూడేళ్లుగా పేరుపై భూమి చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని తెలిపింది. పలుమార్లు పంచాయతీ నిర్వహించిన పెద్దలు అర ఎకరం పట్టా చేయడంతో పాటు రైతు బంధు కింద వచ్చిన రూ.20 వేలు నాజంకు చెల్లించాలని చెప్పారని తెలిపారు. అందుకు అంగీకరించిన గణేశ్ పట్టించుకోలేదని తెలిపింది. నాజం ఆరు నెలల కిందట ఉపాధి నిమిత్తం దుబాయి దేశానికి వలస వెళ్లి 15 రోజుల కిందట స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. గణేశ్ తనకు భూమి చేయకపోవడంపై తన భర్త నాజం మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు జ్యోతి తెలిపింది. వారం రోజులుగా సిరిసిల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 24న మృతిచెందినట్లు తెలిపింది. తన భర్త చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొంది. లేని పక్షంలో తమ కుటుంబంతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రమాకాంత్ తెలిపారు.


SANKRANTI KING విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎస్2 సోమ - మల్లాపూర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | జిఎస్ఎమ్ - మదీనగూడ
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | నెక్లెస్ సత్య - కవాడిగూడ
గలేరియా - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - బాలానగర్

BLOCKBUSTER విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జిఎస్ఎమ్ - మదీనగూడ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీటౌన్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | ఏషియన్ సత్యం - కూకట్‌పల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | షా షహెన్‌షా - చింతల్
ఎస్2 సోమ - మల్లాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్

'మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం'



మాట్లాడుతున్న కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాజొద్దీన్

కరీంనగర్ అర్బన్, జనవరి 25: బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో మైనార్టీలు, దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమని కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ తాజొద్దీన్ విమర్శించారు. ఆయన గురువారం డీసీసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేటీఆర్ కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్‌కు బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకే మద్యం స్కాంలో ఎమ్మెల్సీ కవితను జైలుకు పంపటంలేదన్నారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్, గత బీఆర్ఎస్ ఎంపీ వినోద్ కుమార్‌లు కరీంనగర్ అభివృద్ధికి చేసింది ఏమీలేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న సమయంలో కోట్ల రూపాయల నిధులతో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను కేంద్రం నుంచి తీసుకువచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా, మోసాలకు పాల్పడుతున్నట్లు కేసులు నమోదై జైలుకు వెళుతున్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్, నగర మైనార్టీ ఉపాధ్యక్షులు లైఫ్ హాజరి, ప్రధాన కార్యదర్శి నిహాల్ అహ్మద్, అబ్దుల్ రెహమాన్ ఫెరోస్ ఖాన్, అబ్దుల్ కరీం, ఫిరోజ్, ఇర్షాద్, నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

కరీంనగర్ అర్బన్, జనవరి 25: బూత్ లెవల్ ఏజెంట్లు, బ్లాక్, మండల, పట్టణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులతో గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన దాదాపు 300 మంది బయలుదేరి వెళ్ళారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శిక్షణ శిబిరానికి తరలి వెళ్లిన వాహన శ్రేణిని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్ పార్టీ జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్, టీపీసీసీ కార్యదర్శి వైద్యుడు అంజన్ కుమార్, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

28న అనగనగా... మా బడి పిల్లల కథలు పుస్తకావిష్కరణ

కరీంనగర్ కల్చరల్, జనవరి 25: అనగనగా..మా బడి పిల్లల కథలు పుస్తకాన్ని ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో ఆవిష్కరించనున్నారు. ఈకార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు జడ్పీ చైర్‌పర్సన్ కె విజయ, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి, కరీంనగర్ అడిషనల్ కలెక్టర్లు జీవి శ్యాంప్రసాద్‌లాల్, కె లక్ష్మీకిరణ్, జడ్పీ సీఈవో పవన్‌కుమార్ హాజరు కానున్నారు. చొప్పదండి జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్‌లో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు మాడుగుల రాములు విద్యార్థులను కథా సాహిత్యం వైపునకు పరుగులు పెట్టించారు. తాను సంపాదకునిగా ఉంటూ తమ కుటుంబ సభ్యుల ద్వారా విన్న లేదా స్వీయ కథలను విద్యార్థులను రాసుకురమ్మన్నారు. 84 కథలను సంకలనంగా చేసి పుస్తకాన్ని రూపొందించారు.

రెండు వందల యూనిట్లలోపు కరెంట్ బిల్లులు కట్టొద్దు

జమ్మికుంట, జనవరి 25: రెండు వందల యూనిట్ల లోపు వినియోగించిన ప్రజలు ఎవరు కరెంట్ బిళ్లు కట్టవద్దని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు నివాసంలో గురువారం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎవరైన కరెంట్ బిల్లు కట్టాలని మీ వద్దకు వస్తే ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడిన వీడి యోలు చూపెట్టాలని చెప్పారు. లేదంటే తాను బిల్లు కట్టవద్దని మాట్లాడు తున్న వీడియో చూపెట్టాలన్నారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావుపై అవిశ్వాసం పెట్టి ఇబ్బంది పెట్టాలని చూశారన్నారు. జమ్మికుంట గడ్డపై మళ్లీ గులాబి జెండా ఎగురవేశామన్నారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు టంగుటూరి రాజ్‌కుమార్, మునిపట్ల తిరుపతిరెడ్డి, పోర్నేని సత్యనారాయణరావు, మొలుగు దిలీప్, రామగడుగు రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టీజేఎస్ నాయకుల సంబరాలు

హుజూరాబాద్, జనవరి 25: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఎన్నికైనా సందర్భంగా టీజేఎస్ నాయకులు గురువారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రు లు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు జన సమితి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన అరికిల్ల స్రవంతి, యువజన సమితి రాష్ట్ర సహాయ కార్య దర్శి మోరె గణేష్, యువజన సమితి జిల్లా నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గెలువబోమనే కౌన్సిలర్లను అడ్డుకున్నారు

- కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య

జమ్మికుంట, జనవరి 25: అవిశ్వాస సమావేశానికి హాజరైతే గెలువబోమనే భావనతోనే చైర్మన్ తన దగ్గర ఉన్న కౌన్సిలర్లను రాకుండా అడ్డుకున్నారని కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య అన్నారు. తన వర్గీయులతో కలిసి మాట్లాడిన వీడియోను పొనగంటి మల్లయ్య గురువారం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గత నెల 29న మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావుపై ఇరువై మంది కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాసం పెట్టడం జరిగిందన్నారు. అప్పటి నుండి తాము ఎక్కడ ఉంటే అక్కడకు వస్తూ తమ సభ్యులను చైర్మన్ భయాందోళనకు గురి చేశాడని తెలిపారు. తమ వైపు ఉన్న కౌన్సిల్ సభ్యుల నుండి నలుగురిని తీసుకు వెళ్లారని, అందువల్లే తాము సమావేశానికి హాజరు కాలేక పోయామన్నారు. ఆయన వెంట కౌన్సిల్ సభ్యులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, "RAMYA KOTA W/o KOTA RAMANUJAM", R/o H.No.2-28, Vemulakurthi Village, Ibrahimpatnam Mandal, Jagityal District, Telangana State - 505450, have changed my name as "KOTA SUMALATHA W/o KOTA RAMANUJAM" for all the purposes. AJH-002131

కట్కాపూర్‌లో భూమి అమ్మబడును

★ రాయికల్ మండలంలోని కట్కాపూర్ గ్రామంలో గల ఊరు మధ్యలో ఇండ్ల స్థలము ప్లాట్స్ కి అనుకూలమైన 18 గుంటల భూమి మరియు 6 ఎకరాల తోట అమ్మబడును. సంప్ర : గంట సత్యనారాయణ, సెల్ : 90592 96052 AJK-158923

సేల్స్ బాయ్స్ కావలెను. సాలరీ 20-25 K

★ కరీంనగర్ సిటీలోని మెడికల్ షాప్‌కు అనుభవం కల్గిన సేల్స్ బాయ్స్ కావలెను. సాలరీ 20K-25K ఇవ్వబడును. సంప్ర : 96764 97340, 90595 49808 AJK-14862

ప్యాంట్ మరియు షర్ట్ మేకర్స్ కావలెను

జగిత్యాలలోని సిటిమెన్ టేలర్స్‌లో పని చేయుటకు అనుభవం గల ప్యాంట్ మరియు షర్ట్ మేకర్స్ కావలెను. సంప్రదించండి. 98493 46271 AJK-158922

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

డ్రైవర్లకు నిరుద్యోగ భృతి కల్పించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు

సుభాష్‌నగర్, జనవరి 25: డ్రైవర్లకు ప్రభుత్వం నిరుద్యోగ భృతి కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, ఆల్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆల్ డ్రైవర్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ పథకం ఫలితంగా ఆటో డ్రైవర్లకు పూట గడవడం కష్టంగా మారిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన రవాణా రంగ కార్మికులకు నెలకు రూ.4500 నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైవర్లకు నష్టం కలిగించే సెక్షన్106(1)(2) ఎత్తి వేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి చెలికాని శ్రీనివాస్, కరీంనగస్ పట్టణ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంకె ఆరిఫ్ మొహియుద్దీన్, సతీష్‌కుమార్, కె రవి, ఇరుకుల్ల నరేష్, పోలు రవి, భోగ లక్ష్మన్, శంకర్, వంగ సాంబ, లచ్చయ్య, శ్రావణ్ కుమార్, ఏ తిరుపతి,వంగ రమేశ్, అమర గొండ శంకర్, డి శ్రీనివాస్, రాజు, రమేశ్, వెంకటేశ్, రాజకుమార్, సంపత్, కనకయ్య, సతీష్, కుమార్, శ్రీధర్, ఇ నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

భగత్‌నగర్, జనవరి25: అయోధ్యరామ మందిర ప్రాణ ప్రతిష్ఠపై చిత్రాలు గీసిన విద్యార్థులకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ బహుమతులు అందజేశారు. తెలంగాణ ఆర్ట్స్ ఫిజికల్ అండ్ వర్క్ ఎడ్యుకేషన్ సొసైటీ (టిఏపివెటా) ఆధ్వర్యంలో సంక్రాంతి, అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు నగరంలోని ఎంపీ కార్యాలయంలో బహుమతులు, మెమెంటోలు అందజేశారు.

బీజేపీ టికెట్ కేటాయించాలని వినతి

భగత్‌నగర్, జనవరి25: పెద్దపల్లి బీజేపీఎంపీ టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లాల్‌సింగ్‌ఆర్యాను కలిసి మాతంగి హనుమయ్య వినతి పత్రం అందించారు. డిల్లీలో ఆర్యాను మర్యాదపూర్వకంగాకలిసి తనకు పెద్దపల్లి బీజేపీ ఎంపీ టికెట్ కేటాయించేలా పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, అమిత్‌షాల దృష్టికి తీసుకెళ్తానని ఆర్యా హామి ఇచ్చినట్లు హనుమయ్య తెలిపారు.

'బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు'

కరీంనగర్ అర్బన్, జనవరి 25: బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అవినీతి జరిగిందని టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రహమత్ హుస్సేన్, కరీంనగర్, పెద్దపల్లి, పార్లమెంట్ సమన్వయ కర్త ముల్కల ప్రవీణ్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కేటీఆర్ అధికారం చేజారడంతో మతిభ్రమించి కాంగ్రెస్‌పై అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని అన్నారు. ఓటమిపై సమీక్షించుకోవాల్సింది పోయి కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అవహేళనగా మాట్లాడడం ప్రజల తీర్పును ధిక్కరించడ మేనన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమాన్ని వదిలేసి భూకబ్జాలు, అవినీతి, అక్రమాల పాలననే సాగించారన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నీల ముచ్చట్లు

కరీంనగర్ కల్చరల్, జనవరి 25: తెరవే ఆధ్వర్యంలో గురువారం 129వ ఎన్నీల ముచ్చట్లను భగత్‌నగర్‌లో రచయిత, సమీక్షకుడు గజేందర్‌రెడ్డి ఆతిథ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీవి కుమార్, దామర కుంట శంకరయ్య, అన్నవరం దేవేందర్, పీఎస్ రవీంద్ర, కందుకూరి అంజయ్య, గాజోజు నాగభూషణం, కూకట్ల తిరుపతి, దేవి యాదగిరి, నడిమెట్ల రామయ్య పాల్గొన్నారు.

ధర్మనిధి సాహిత్య పురస్కారానికి దాస్యం సేనాధిపతి ఎంపిక

కరీంనగర్ కల్చరల్, జనవరి25: తెలంగాణ సాహిత్యపరిషత్ ధర్మనిధి సాహిత్య పురస్కారానికి జిల్లాకు చెందిన కవి, విమర్శకుడు దాస్యం సేనాధిపతి ఎంపికైనట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య గురువారం తెలిపారు. ఈ యేడు మడుపు కులశేఖరరావు సాహిత్య పురస్కారం సేనాధిపతికి ఇవ్వనున్నట్లు ఈనెల 30న సాయంత్రం పరిషత్తులోని దేవులపల్లి రామానుజారావు కళామందిరంలో పురస్కార ప్రదానం ఉంటుందని అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఈసందర్భంగా నంది శ్రీనివాస్, కొత్త అనిల్‌కుమార్, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ కలువకుంట రామకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.

జీవో నంబర్ 55ను వెనక్కి తీసుకోవాలని ఆందోళన



తెలంగాణచౌక్‌లో ధర్నా చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

గణేశ్‌నగర్, జనవరి25: వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములు లను హైకోర్టుకు కేటాయించే జీవో నంబర్ 55ను గవర్నమెంట్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ చౌక్ వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ బుధవారం యాని వర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ,ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దని గత నెల రోజులుగా యూనివర్సిటి వద్ద ఏబీవీపీ నిరసనలు, ధర్నాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించి నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కార్యచరణ రూపొంది స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, స్టేట్ లా ఫోరమ్ కో కన్వీనర్ ప్రమోద్, రాష్ట్ర కార్యసమితి సభ్యులు జెల్లపల్లి అంజన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూష, నితీష్, మధు నగర కార్యదర్శి నందు, నగర సంయుక్త కార్యదర్శులు పాల్గొన్నారు.

'కక్షసాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకోం'



మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, జనవరి 25: కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకోబోమని మేయర్ సునీల్‌రావు అన్నారు. కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ తెచ్చిన ఘనత ఆనాటి ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కే దక్కుతుందని మేయర్ అన్నారు. గురువారం నగరంలో మీడియా సమావేశంలో మేయర్ మాట్లాడుతూ స్మార్ట్‌సిటీ తెచ్చానని ఎంపీ సంజయ్ చేసిన వాఖ్యలు పూర్తిగా అబద్ధమని ఖండించారు. స్మార్ట్‌సిటీ పనులు పూర్తిగా నిబంధనల మేరకు జరిగాయన్నారు. స్మార్ట్‌సిటీపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఎలాంటి విచారణనైనా జరిపించుకోవచ్చని మేయర్ స్పష్టం చేశారు. కొంత మంది కార్పొరేటర్లపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్న దానిపై మేయర్ స్పందిస్తూ మేమంతా ప్రజా సేవకులమని, డివిజన్లలోని ఏదైనా సమస్యలు, వ్యక్తిగత వివాదాలుంటే మావద్దకు వస్తారని, అందరికీ న్యాయం జరుగలేదని కొందరు ఆరోపించడం సహజమేనని అన్నారు. అయితే తప్పు ఎవరూ చేసినా శిక్షార్హులేనని, పోలీసులు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందని అన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు గంటకల్యాణి శ్రీనివాస్, గందె మాధవి మహేశ్, చాడగొండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, కుర్ర తిరుపతి, ఎడ్ల సరితఅశోక్, ఎదుల్ల రాజశేఖర్, ఐలేందర్‌యాదవ్, నాంపల్లి శ్రీనివాస్, పిట్టల వినోద శ్రీనివాస్, గుగ్గిళ్ళశ్రీనివాస్, నక్కపద్మ కృష్ణ, తులా రాజేశ్వరిబాలయ్య, కాశెట్టి లావణ్యశ్రీనివాస్, కోల మాలతిసంపత్, నాయకులు ఎం.ఎ. కరీం, అనిల్, హమీద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

కరీంనగర్ టౌన్: నగరంలోని శివారు ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని మేయర్ కోరారు. గురువారం తీగలగుట్టపల్లిలో కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌తో కలిసి 49 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం



మున్సిపల్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న అధికారులు

జమ్మికుంట రూరల్, జనవరి 25: జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావుపై కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య పెట్టిన అవిశ్వాసం గురువారం వీగిపోయింది. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు కరీంనగర్ రెవిన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్ అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేశారు. 10వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి మాత్రమే హాజరయ్యారు. మిగితా 29మంది సభ్యులు హాజరు కాలేదు. మున్సిపల్ పరిధిలో 30మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరితో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడు ఒకరు ఉన్నారు. వీరిలో మూడో వంతు 21మంది హాజరు ఉంటేనే అవిశ్వాస సమావేశం జరుగుతుంది. చైర్మన్ రాజేశ్వర్‌రావు వైపు 14మంది సభ్యులు ఉన్నప్పటికీ సమావేశానికి దూరంగా ఉన్నారు. కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య వైపు 16మంది సభ్యులు ఉన్నప్పటికీ వారు హాజరైన ఫలితం లేదని భావిం చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు సమావేశం గడువు పొడిగించినా ఎవరు హాజరు కాలేదు. దీంతో 1.30గంటలకు ఆర్డీవో మహేశ్వర్ అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీస్‌లు భారీ బందోస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ జీవన్‌రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి పాటుపడాలి

చొప్పదండి, జనవరి 25: అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేసి మం డల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మండలపరిషత్ సర్వసభ్య సమావేశానికి గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, ఎంపీడీవో స్వరూప తదితరులు పాల్గొన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సభ్యులు సన్మానించారు. అనంతరం ఆర్నకొండ గ్రామపం చాయతీ కార్యాలయం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

'హామీలను విస్మరించడం వల్లే ఓటమి'

చిగురుమామిడి, జనవరి 25: బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు విస్మరించడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని ప్రజలు ఓడించారని జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము అభివృద్ధి చేశామని చెబుతున్న వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు. సమావేశంలో చిట్టుమల్ల రవీందర్, కోణేటి రాములు, పూల లచ్చిరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిపై చర్చకు రాని ఎంపీ'

మానకొండూర్, జనవరి 25: మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని కేటీఆర్ సవాల్ విసిరితే కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తోకముడిచాడని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అన్నారు. మానకొండూర్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బండి సంజయ్ కరీంనగర్‌కు చేసిందేమీ లేదని చెప్పారు. అందుకే చర్చకు రాకుండా తప్పించుకున్నారని విమర్శించారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ కనమల్ల విజయ, జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచులు రొడ్డ పృథ్వీరాజ్, రామంచ గోపాల్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు కోసం యువత ఆలోచించాలి

హుజూరాబాద్, జనవరి 25: దేశ భవిష్యత్తు కోసం యువత ఆలోచించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని బీజేవైఎం ఆధ్వర్యంలో యువ ఓటర్ల సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యలో కీలకమైనది ఓటు హక్కు అన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి మోదీ దేశాభివృద్ధి కోసం పాటు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పైళ్ల వెంకట్‌రెడ్డి, రామారాజు, ప్రభాకర్, రమేష్, రాజు, రవీందర్, మహేష్, చైతన్యరెడ్డి, సాయికృష్ణ, దేవగౌడ్, అశోక్, బంటు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి



హుజూరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

హుజూరాబాద్, జనవరి 25: అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీవో రాజు అన్నారు. హుజూరాబాద్ పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో రాజు హాజరై ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అలాగే హెడ్ పోస్టాఫీస్ కార్యాలయంలో వినియోగదారులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్ర మంలో సీఐ రమేష్, తహసీల్దార్ విజయ్‌కుమార్, రంజిత్, ఊకంటి మహేందర్, మోహన్, అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూరాబాద్ రూరల్: చెల్పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ఓటరు డేపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై రాజుగౌడ్, సర్పంచ్ మహేందర్‌గౌడ్, పీహెచ్‌సీ డాక్టర్ మధుకర్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజేందర్ పాల్గొన్నారు.

గణేశ్‌నగర్: శాతవాహన యూనివర్సిటీ ఫార్మసిటికల్స్ కాలేజీలో హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ముద్రించిన వాల్ పోస్టర్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీశైలం ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవ స్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ . కిషోర్ ఈట. శ్రీశైలం,ఈట. భాగ్యలక్ష్మి, సాగర్, శ్రీధర్ పాల్గొన్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని తహసీల్దార్ అనుపమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీనియర్ సిటీజన్లను ఘనంగా సన్మానించారు. అనంతరం సీనియర్ సిటీజన్లు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్ఐలు లక్మారెడ్డి, అరుణ, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆంజనేయరావు విద్యార్థులకు సూచించారు.

ఘనంగా సహస్ర దీపారాధన

కరీంనగర్‌రూరల్, జనవరి 25: కరీంనగర్‌రూరల్ మండలం నగునూరులోని శ్రీ దుర్గా భవానిదేవాలయంలో అమ్మవారి పల్లకిసేవ, ఉయ్యాల సేవ, సహస్రదీపారాధన ఘనంగా జరిగాయి. వేద పండితులు పురాణం మహేశ్వర శర్మఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పవనకృష్ణశర్మ అమ్మవారికి పల్లకిసేవ, ఉయ్యాల సేవ, సహస్ర దీపారాధన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు వంగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కుమార్

కరీంనగర్‌టౌన్, జనవరి25: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జంగాలపల్లి కుమార్ నియమితులయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి, జిల్లా చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

● సంక్షిప్త సమాచారం..

●భగత్‌నగర్: జిల్లాలో చిట్‌ఫండ్ నిర్వాహకులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగేందర్ డిమాండ్ చేశారు. చిట్‌ఫండ్ నిర్వాహకులు గడువు ముగిసినా చిట్ వేసిన వారికి డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.

●భగత్‌నగర్: నగరంలో శుక్రవారం నిర్వహించే మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వినర్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన గంటి కేదారి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టేకుమల్ల పమ్మయ్య, బికెఎంయు జిల్లా అధ్యక్షుడు బోయిని అశోక్ పాల్గొన్నారు.

●సుభాష్‌నగర్: తెలంగాణ ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను గురువారం ప్రెస్‌భవన్‌లో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పొల్కం లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్‌మోహన్, ఉపాధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

●కరీంనగర్ కల్చరల్: సాహితీ సాంస్కృతిక సంస్థ కళానిలయం బుక్ ఆఫ్ రికార్డు కోసం బాపు 90వ జన్మదినం సందర్భంగా ఇటీవల ప్రత్యక్ష, పరోక్ష విధానంలో పోటీలు నిర్వహించగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధన్గరివాడికి చెందిన 10వ తరగతి విద్యార్థిని టి సంజన బాపు చిత్రకళా పురస్కారం అందుకుంది. హైదరాబాద్ త్యాగరాయగానసభలో జరిగిన కార్యక్రమంలో సంజన పురస్కారాన్ని స్వీకరించింది.

●కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని మహిళ పోలీసు ఠాణా నూతన సీఐగా బదిలీపై వచ్చిన శ్రీలతను బీజేపీ మహిళా మోర్చారాష్ట్ర నాయకురాలు డాక్టర్ పి.సుజాతరెడ్డి గురువారం కలిసి అభినందనలు తెలిపారు.

●సుభాష్‌నగర్: తప్పుడు సమాచారంతో అధికారులను తప్పుడుతోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చింతకుంట వ్యవసాయ సొసైటీ సభ్యులు కోరారు. ఈమేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన భూమిపై అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు.

●కరీంనగర్‌రూరల్: కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్‌లోని పోచమ్మ దేవాలయం ముందు ఉన్న పోతరాజు విగ్రహాన్ని బెజ్జంకి బాబు అనే వ్యక్తి ధ్వంసం చేశాడు. గ్రామంలో మతిస్థిమితం లేని బెజ్జంకి బాబు గతంలో మల్లన్న గుడిలో హుండీలను పగుల గొట్టాడని, హనుమాన్ ఆలయంలో రాముని అక్షింతలు బయటకు తెచ్చి వెదజల్లాడని, వినాయకుని పంచెలు ఎత్తుకెళ్లాడని సర్పంచ్ ఊరడి మంజులమల్లారెడ్డి తెలిపారు.

●కరీంనగర్ టౌన్: కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెర్యాల రవీందర్‌రావు జన్మదినవేడుకలు కిమ్స్ డిగ్రీ అండ్ పీజి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. సహజ, రూసో, పావులోవ, కిమ్స్ డిగ్రీ, పిజి హోటల్ మేనేజ్‌మెంట్ అధ్యాపకులు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాకేత్‌రామారావు, కిమ్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

● శంకరపట్నం: సమస్యలు కలిగి ఆపదలో ఉన్న పిల్లలను గుర్తించి వారి పరిరక్షణలో గ్రామ కమిటీలు ముందు వరుసలో ఉండాలని సీడీపీవో సబితా అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.

● హుజూరాబాద్: రంగనాయకుల గుట్ట వద్ద ఫిబ్రవరి నెలలో నిర్వహించే శ్రీసమ్మక్క-సారలమ్మ జాతరకు గురువారం టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించినట్లు ఆలయ ఈవో కె సుధాకర్ తెలిపారు.

● ఇల్లందకుంట: మాల మహనాడు ఆఫ్ ఇండియా జాతీ య కార్యదర్శిగా గడ్డివానిపల్లె గ్రామానికి చెందిన మాదాసు మహేందర్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

● సైదాపూర్: మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ భర్త గాలన్న ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యు లను మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ నార దాసు లక్ష్మణ్‌రావు, సుడా చైర్మన్ రామకృష్ణారావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్ సతీమణి మాధవి పరామర్శించారు.

● వీణవంక: కొండపాకలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను ఎస్సై వంశీకృష్ణ సీజ్ చేశారు.

● తిమ్మాపూర్: శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మాథ్స్ విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న దండె శ్రీనివాస్‌కు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసిందని విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు.

● మానకొండూర్: రాజీవ్‌నగర్ కాలనీలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాల్య వివాహాలు, లింగవివక్షత, బర్త్ రిజిస్ట్రేషన్, తదితర విషయాలపై సీడీపీవో సబిత అవగాహన కల్పించారు.

● చిగురుమామిడి: పార్టీ పటిష్ఠతకు పాటుపడుతున్న కార్యకర్తలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్తశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఒగులాపూర్, మూదిమానిక్యం గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు చెప్యాల నారాయణరెడ్డి తండ్రి రాంరెడ్డి, తాటిపెల్లి లక్ష్మణ్ తల్లి దుర్గవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించారు.

-రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళశాలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని తెలంగాణ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టరు వసుకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం సందర్శించారు.

●గంగాధర: గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహపూర్వక క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రెస్‌క్లబ్ సభ్యులు తెలిపారు. పోలీస్, విలేకరుల, అధికారులు, ప్రజాప్రతిధుల జట్లు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

●జమ్మికుంట: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్థాయి సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

●ఇల్లందకుంట: కాంగ్రెస్ శ్రేణులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో హైదరాబాద్ తరలివెళ్లారు.